పత్రికాప్రకటన                                                            కాకినాడ అక్టోబరు 7, 2019.

## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన కలక్టరు

ప్రభుత్వోద్యోగులు విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల్లో నియమించి వారికి సహాయం చేయుటకు చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ స్పందన సమావేశపుహాలులో ఆరుగురు అభ్యర్థులకు కారుణ్య నియామకపత్రాలను కలక్టరు చేతుల మీదుగా అందజేసారు. చనిపోయిన ఉద్యోగుల కుటుంబీకులు కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి సహకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బి.కోటేశ్వరరావు పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించగా వారి కుమారుడు బి.శ్రీసాయి లోకేష్ కు విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ నియామకపత్రం అందజేసారు. అదే విధంగా రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయుడుగా పని చేస్తూ మరణించిన ఆర్.సోమరాజు కుమారుడు ఆర్.రమేష్ రెడ్డికి జూనియర్ అసిస్టెంట్ గా ఇరిగేషన్ శాఖ తునిలో నియమిస్తూ నియామక పత్రాలు అందజేసారు. సి.పరంజ్యోతి బాబు పోలీస్ శాఖలో పని చేస్తూ మరణించగా అతని భార్య సి.సలోమి గ్రేస్‌కు మత్స్యశాఖలో జూనియర్ అసిస్టెంట్ గా కారుణ్య నియామక పత్రాలు కలక్టరు ఆమెకు అందజేసారు. అదే విధంగా కె.ప్రదీప్ కుమార్ టైపిస్టు గోకవరం ఎమ్.పిడిఓ కార్యాలయంలోను, డి.చంద్రశేఖర్ టైపిస్టు, పి.గన్నవరం ఎమ్‌పిడిఓ కార్యాలయంలోను, కె.వీరేంద్రనాద్ కపిలేశ్వరపురం ఎమ్‌పిడిఓ కార్యాలయంలోను నియమిస్తూ నియామక ఉత్తర్వులు కలక్టరు అందజేసారు.

ఈ కార్యక్రమంలో జెసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జెడ్.పి సిఇఓ ఎమ్.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)